రైతే దేశానికి భరోసా
వ్యవసాయమే ప్రగతికి దారిదీ

రైతు బలం... దేశం బలం

తెలుగు రాష్ట్రాల
రైతన్నల కోసం...
రైతన్నల గొంతుక

- సంపుట : 01
- సంచిక : 01
- తేదీ : 02-07-2026 గురువారం
- పేజీలు : 08

# ఆద్రిత

వ్యవసాయ పత్రిక
( టీ మీడియా అనుబంధం )





వ్యవసాయ సాంకేతికత | పంటల సమాచారం | వాతావరణ సూచనలు | ప్రభుత్వ పథకాలు | పశుసంవర్ధకమ | మార్కెట్ ధరలు

Published From : Hyderabad, Telangana | www.tmedia.in | info@tmedia.in | Follow Us :


## ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల

### ఏరువాక పూర్ణిమి తర్వాత రైతులకు శుభవార్త



- 3200 కునక్కుల నీటిని తూర్పు డెల్టా ప్రధాన కాల్వకు విడుదల
- కలెక్టర్ లక్ష్మీ శా స్విచ్ అన్ చేసి నీటి విడుదల
- రైతులు పువ్వలంగా పంటలు పండించాలవి ఆకాంక్ష

విజయవాడ: ఏరువాక పూర్ణిమి తర్వాత కృష్ణా దెల్టాకు నీరు విడుదల చేయటం ఎంతో సంతోపంగా ఉందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా అన్నారు. ప్రకాశం బ్యారేజీ నుంచి తూర్పు దెల్టా ప్రధాన కాల్వకు 3200 కునక్కుల నీటిని విడుదల చేశారు. శాస్త్రణ శుభాలు చేసి కృష్ణమ్మకు సారె సమర్పించారు. జిలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ రాంబాబు, సాగు నీటి సంఘాల వినియోగదారుల సంఘాల సమాఖ్య అద్యక్షుడు ఆల్ల గోపాలకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అద్యక్షురాలు గద్దె అనురాధ పాల్గొన్నారు.
440 కోట్ల రూపాయలతో ప్రభుత్వం సాగు నీటి ప్రాజెక్టులకు, పంట కాల్వల మరమ్మత్తులు చేసిందని తెలిపిన ఆల్ల గోపాలకృష్ణ. రైతులు నీటిని సద్వినియోగం చేసుకుని పంటలు పండించాలవి ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అద్యక్షురాలు గద్దె అనురాధ పిలుపునిచ్చారు.

## 2వ విడత రైతు భరోసా నిధులు విడుదల

### 10.68 లక్షల మంది రైతులకు రూ.1,590.02 కోట్లు జమ



- 2 నుంచి 3 ఎకరాల వరకు సాగుభూమి ఉన్న రైతులకు సాయం
- 26.50 లక్షల ఎకరాల సాగుభూమికి పట్టుబడి సహాయం
- ఇప్పటివరకు 54.96 లక్షల మంది రైతులకు రూ.4,072.04 కోట్లు జమ

హైదరాబాద్: రాష్ట్రంలోని అన్నదాతకు తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్‌న్యూస్ చెప్పంది. రైతుభరోసా పథకం అమలలో మరో ముందడుగు వేస్తూ రైతులకు ఇచ్చిన హామీల మేరకు రెండో విడత రైతుభరోసా నిధులను బుధవారం విడుదల చేసింది.
2 నుంచి 3 ఎకరాల వరకు సాగుభూమి కలిగిన రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా రూ.1,590.02 కోట్లు జమ చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ విడతలో రాష్ట్రవ్యాప్తంగా 10.68 లక్షల మంది రైతులు రైతుభరోసా సాయం పొందారు.



**మొత్తం రెండవిడతలు కలిపి: 54.96 లక్షల మంది రైతులకు రూ.4,072.04 కోట్లు**



## ప్రయోగాత్మక సాగుకు రెండు కోత్త వరి వంగడాలు

### అధిక దిగుబడి, తెగుళ్లను తట్టుకునే సామర్థ్యంతో శాత్రవేత్తల అభివృద్ధి

బాపట్ల వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన రెండు కోత్త వరి రకాలను ప్రయోగాత్మక సాగు కోసం విడుదల చేశారు. 'ఏరువాక' కేంద్రాలు జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయాల ద్వారా ఎదు జిల్లాల్లోని ఎంపిక చేసిన రైతులకు వీటి విత్తనాలను పంపిణీచేస్తు. జిల్లాల్లోని ఎంపిక చేసిన రైతు,వీటి విత్తనాలను పంపిణీ చేస్తున్నారు. BPT-3372, BPT-3284 అనే రెండు వరి రకాలను అధిక దిగుబడి, తెగుళ్లను తట్టుకునే సామర్థ్యం కలిగిన ఈ రకాలను ఎంపిక చేసిన జిల్లాల్లో పంపిణీ చేస్తున్నారు.

#### మొదటి రకం : BPT-3372



- **కాలపరిమితి:** 145–150 రోజులు
- **దిగుబడి:** హెక్టారుకు 6.50–7.50 టన్నులు
- **గింజ నాణ్యత:** పొడవైన, సన్నని గింజ
- **ప్రత్యేకతలు:**
  - ✓ ఎగుమతికి అనుకూలం
  - ✓ గోధుమ రంగు ఆకుమిడత, అగ్గి తెగులను తట్టుకంటుంది
  - ✓ పొలంలో పడిపోదు
  - ✓ నీటి పారుదల సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో సాగుకు అనుకూలం

**విత్తనాలు పంపిణీ చేస్తున్న జిల్లాలు:**
బాపట్ల, గుంటూరు, ప్రకాశం, కృష్ణ, ఎన్టీఆర్, ఏలూరు, పశ్చిమ గోదావరి

#### రెండో రకం : BPT-3284

- **కాలపరిమితి:** 130–135 రోజులు
- **దిగుబడి:** హెక్టారుకు 6–6.50 టన్నులు
- **గింజ నాణ్యత:** మధ్యస్థ సన్నని గింజ రకం
- **ప్రత్యేకతలు:**
  - ✓ గోధుమ రంగు ఆకుమిడత, అగ్గి తెగులను తట్టుకంటుంది
  - ✓ సులభంగా పడిపోదు
  - ✓ 75–80 రోజుల్లో కంకి పర్విదే దశకు చేరుకుంటుంది
  - ✓ 80 రోజుల లోపు ఎరువులు వేయాలి
  - ✓ 'ఎల్ నినో' ప్రభావాన్ని దృష్ట్యా ఆలస్య విత్తనానికి అనుకూలం
  - ✓ రబీ సీజన్‌లో సాగుకు కూడా అనుకూలం

**విత్తనాలు పంపిణీ చేస్తున్న జిల్లాలు:**
బాపట్ల, పల్నాడు, తిరుపతి, నంద్యాల, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం

"మూడేళ్ల ప్రయోగాత్మక సాగు దశ పూర్తయన తర్వాత, వీటిని మార్కెట్‌లోకి విడుదల చేయడానికి ఆమోదం కోసం ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి సమర్పిస్తాము."



- డా. కృష్ణవేణి
ప్రధాన శాస్త్రవేత్త
వ్యవసాయ పరిశోధన కేంద్రం, బాపట్ల